విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

అవకతవకలకు పాల్పపడితే కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ధాన్యం సేకరణ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణ, వసతి గృహాల తనిఖీ-మరమ్మతులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కార్యక్రమం మొదలైన దృష్ట్యా ఎక్కడ కూడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో పాటు సహకార శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సంవత్సరం ధాన్యం సేకరణలో రైతులకు ఏలాంటి సమస్య రాకూడదని స్పష్టం చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా అవకతవకులకు పాల్పడితే సహించేది లేదని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు బనాయిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ రైతు భరోసా కేంద్రాల పనితీరు పరిశీలించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరుగుతూ ఉందా లేదా గమనించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి అందజేయాలన్నారు. తక్షణమే మరమ్మతు చేయవలసిన భవనాలకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిద్ధం చేసి పంపాలన్నారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో వివిధ సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి వాటి స్థితిగతుల వివరాలను ఇంజనీరింగ్ విభాగానికి అందజేయాలన్నారు. తక్షణమే మరమ్మతు చేయవలసిన భవనాలకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిద్ధం చేసి పంపాలన్నారు. అలాగే జిల్లా సహకార అధికారి కూడా తనిఖీలు చేసి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నడుస్తుందా లేదా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలకులుగా నియమించబడిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి శ్రీధర్ ఈనెల 22వ తేదీన జిల్లాకు రానున్నారన్నారు. ఆలోగా ఎన్నికల అధికారులు వారి నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు-జనాభా నిష్పత్తి, స్త్రీ పులింగ నిష్పత్తి యువ ఓటర్లకు సంబంధించిన రికార్డులు, బూతు స్థాయి అధికారుల రిజిస్టర్లు అన్నీ కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్లు నిర్మించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో రాజుపేట నేషనల్ కాలేజీ నుండి ఎస్.ఎన్. గొల్లపాలెంవెళ్లేరోడ్డు శారద నగర్ నుండి పోలాటి తిప్ప, కోన, పల్లె తుమ్మలపాలెం, కృష్ణా యూనివర్సిటీ రుద్రవరం. దిగువనున్న గ్రామాల రహదారి చిన్నాపురం నుండి దిగవనున్న పలు గ్రామాల రహదారులు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అసౌకర్యం గా వాహనాలకు, ప్రయాణికులకు, పాదచారులకు ప్రమాద భరితంగా ఉన్నాయని తెలిపామన్నారు. ఇవన్నీ నూతన రోడ్లు నిర్మించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినట్టు రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి శ్రేణులు గడ్డం రాజు, గళ్ళ తిమోతి,వంపు గడవల చౌదరి, ఇలియాస్ భాష, కాంతారావు, పినిశెట్టి నాగఛాయాదేవి, లంకి శెట్టి నీరజ,గోపు సత్యం, లంకె నారాయణ ప్రసాద్, పంచ పర్వాల కాశీ విశ్వనాథ్, కర్రీ మహేష్ ,శాయనశివ, పుప్పాల ప్రసాద్, సుశీల, గంపల భవాని, ఈవనమణి బాబు,సుదర్శన్, వేణు,చిరంజీవి గంపల కృష్ణ,వాసు,కొండ మేస్త్రి,భాషి తదితరులు పాల్గొన్నారు.

చంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈ నెల 13వ తేదిన చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద చల్లపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర ఈ నెల 13 వ తేదిన ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం చాలా భాదాకరం. తన కుమారుడి చదువు కోసం హాస్టల్ ఫీజు చెల్లించలేక ఇలా ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోటులో పేర్కొన్నారు. చంద్ర మరణం వల్ల ఆ కుటుంబం దిక్కులేనివారయ్యారు. గత 16 సంవత్సరాలుగా అవనిగడ్డ నియోజకవర్గంలో సిటీకేబుల్ రిపోర్టర్గా చంద్ర ఎన్నో సేవలు అందించారు. ప్రభుత్వం తరుపున అతనికి జర్నలిస్ట్ గుర్తింపు కార్డు అయిన అక్రిడేషన్లు ఉన్నాయి. ఫోర్త్ ఎస్టేట్గా ఉన్న జర్నలిస్ట్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం విచారకరం. ఈ కార్యక్రమంలో దివిసీమ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు దివి సారంగపాణి, అయ్యంగార్, పునుమాక సద్గుసరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు సి హెచ్ రమేష్, సింహాద్రి జయరామ్, ఆర్ సుబ్రహ్మణ్యం, జొన్నా రవిశంకర్, పెన్ నాయకులు అప్పికట్ల శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు కోట యూరిగాగారిన్, అసోసియేషన్ నాయకులు నాంచారయ్య, కళ్యాణ్, రామారావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక ఈడేపల్లి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి మందిరం నందు, శ్రీ సత్య సాయి బాబా వారి 98వ జన్మదినోత్సవ వేడుకలు, యమలహ,ఆదివారం మహిళా విభాగం ఇంచార్జ్, బి కాళికాదేవి, జ్యోతి ప్రజ్వలన చేయగా, ఓంకారం సుప్రభాతం నగర సంకీర్తనతో, కార్యక్రమాన్ని ప్రారంభించరి. అనంతరం పంచమాతలలో విశిష్టమైన, గోమాత, శ్రీ సత్యసాయి మహిళా విభాగం వారు, " గోపూజను " నిర్వహించరి. అనంతరం ఏకాదశ,రుద్రాభిషేకం నిర్వహించరి. అనంతరం,ప్రభుత్వ వృద్ధాశ్రమంలో, వృద్ధులకు శీతాకాలం సందర్భంగా, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం, నారాయణ సేవ నిర్వహించరి. మందిరం నందు, ఎంపిక చేసిన నిరుపేదలైన 25 కుటుంబములవారికి, నెలవారి సరుకులైన," శ్రీ సత్య సాయి అమృత కలశములను " పంపిణీ చేసిరి.ఈ సందర్భంగా, సమితి విద్యా విభాగ సమన్వయకర్త, పి కళ్యాణి మాట్లాడుతూ, ఈ మహిళా దినోత్సవం నాడు, గోపూజ నిర్వహించి, వృద్ధులకు సేవ చేసుకోవటం, అదృష్టంగా భావిస్తూ,ఈ జన్మ దినోత్సవ వేడుకలలో, మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనవలసినదిగా తెలియజేసిరి.ఈ కార్యక్రమంలో, సమితి కన్వీనర్ పోతు కూచి ఆంజనేయ కుమార్, జ్ఞానేశ్వర్ శర్మ, వరప్రసాదులతో పాటు, శ్రీమతి.యస్ సురేఖ, మైలవరం అనురాధ, జ్యోతి, శ్యామల, గజలక్ష్మి, పి నాగమణి, ఎస్ విశాలి, ఎం భాగ్యలక్ష్మి లు పాల్గొన్న కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే సంతోషం : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలలో వెలకట్ట లేని సంతోషాన్ని నింపుతున్నాయని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని కోసూరు గ్రామంలో సోమవారంఉదయం, సాయంత్రంనిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు తో గద్దెనెక్కి అధికారంలో ఉండగా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెనుమూడి రమేష్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, ఎంపీటీసీ భర్త డొక్కు కృష్ణ, అధికార పార్టీ నాయకులు, గ్రామస్థాయి అధికారులు, పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గన్నవరం : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు, పుణ్యఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్ కుమార్ అన్నారు. మండలంలోని గ్రంథాలయాల్లో గత వారం రోజులుగా జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో జరిగిన సభకు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు అధ్యక్షత వహించగా విజయభూషణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలను విజ్ఞానవంతులను చేయటమే గ్రంథాలయాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎంతో విలువైన విజ్ఞాన ఘని ఉందని చెప్పారు. అందరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం నమోదుకు నగదు చెల్లిస్తామని తెలిపారు. పోటీలలో గెల పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గన్నే వెంకట్రావు, కంభంపాటి సూర్యచంద్రరావు, గోగినేని హరికృష్ణ ప్రసాదరావు, చిమట రామారావు, ఎం.ప్రభాకర్ చౌదరి, గ్రంథాలయ ఇన్చార్జి డి.బాబూరావు, ఎం.రామచంద్రరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి

విశాలాంధ్ర అవనిగడ్డ : ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని దక్షిణ భారతదేశ కాపు జెఎసి కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారం నాగాయలంక లో నిర్వహిస్తున్న దివిరాయల కాపు సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన రాము నాగాయలంక వెళ్తూ మార్గం మధ్యలో ఉన్న మండల పార్టీ జనసేన అధ్యక్షులు గుడివాక శేషుబాబు కార్యాలయానికి విచ్చేసి జనసైనికులు, వీరమహిళలను అందరిని ఆత్మీయంగా పరిచయం చేసుకుని ఇటీవల అవనిగడ్డలో జరిగిన పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన గుడివాక శేషుబాబును,జనసైనికులను, వీరమహిళలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతం చేస్తూ అవనిగడ్డలో జనసేన జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి లు బొప్పన బాబు, కటికల వసంత్, తోట ఆంజనేయులు లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో బెయిల్ బ్రిడ్జి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామం వద్ద అయినంపూడి డ్రైన్ పైఏడెనిమిది సంవత్సరాలక్రితం నిర్మించిన బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. సంబం ధిత శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించకపోవడంతో త్వరలో రాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని ఆ వంతెన పరిసర ప్రాంతాల్లోని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాలకు అనుసంధానంగా, మొవ్వ-గూడూరు మండలాలను కలు పుతూ గల ఈ వంతెన (రేకులతో ఏర్పాటు చేసినది) తుప్పు పట్టి విరిగిపోయి, జాయింట్లు కదిలిపోయి భయంకరంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అయినంపూడి మురుగు కాలవపై గల వంతెన ప్రమాద స్థితికి చేరడంతో అప్పటి శాసనసభ్యురాలు ఉప్పులేటి కల్పన పర్యవేక్షణలో రోడ్లు భవనాల శాఖ అధికారులు లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ వంతెన నిర్మించారు. అప్పట్లో దీనిపై భారీ వాహనాలు నడప రాదని ఆంక్షలు విధించినా అప్పటినుంచి నేటికీ అమలులో అధికారులు విఫలమైనారు. ఆర్టీసీ బస్సులు కాకుండా భారీ వాహనాలు సైతం (లోడుతో ఉన్న టిప్పర్లు, 10 టైర్ లారీలు) రాకపోకలు యధావిధిగానే సాగుతున్నాయి. ఆవంతెన వేసిన కొత్తలో అధికారులు నిఘా ఏర్పాటు చేసిన రాను రాను దీనిని పట్టించుకునే నాధుడే కరువైనారు. దీనితో బందరు వైపు నుంచి మొవ్వ ప్రాంతం వైపు, ఈ ప్రాంతం నుంచి మచిలీపట్నం మీదుగా వేరే జిల్లాలకు వెళ్లే వాహనాలు రాకపోకలు యధావిధిగానే కొనసాగుతున్నాయి. రెండు మూడు సంవత్సరాల క్రితం ఈ వంతెనకు రేకులు పోయి చిల్లులు పడిన చోట మరమ్మతులు కూడా నిర్వహించారు. ప్రస్తుతం రేకుల జాయింట్లు ఎడమవ్వటమే కాకుండా ఒకటి రెండు చోట్ల దెబ్బతిని చిల్లులు కూడా పడ్డాయి. దీనిపై ద్విచక్ర వాహనదారులు, పాదచారులు సైతం వెళ్లాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్కు సంబంధించి వారం పది రోజుల్లో వరి కోతలు, కుప్పలు వేసి నూర్పిడిలు జరిగనున్నాయి. ఈ సందర్భంగా రైతులు పొలాలకు ట్రాక్టర్ల పై కూలీలను, అలాగే ట్రాక్టర్ల పై ధాన్యాన్ని తరలించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. ఈ దశలో ఏమైనా ప్రమాదాలు జరిగితే రైతులు పడరాని పాట్లు పడతారు. వీడిని దృష్టిలో ఉంచుకొని పాలకులు, సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు చేయించి త్వరలో శాశ్వతమైన వంతెన ఏర్పాటు చేయాలని వంతెనకు ఇరువైపులా గల పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విన్నకోట- చింతలగుండకు రోడ్డుకు మర్మమతులు

విశాలాంధ్ర - గుడివాడ : గుడ్లవల్లేరు మండంలోని చింతలగుంట నుండి విన్నకోట వెళ్లే కాల్వగట్టు రోడ్డు గుంతలతో అధ్వనంగా ఉండడంతో గ్రామస్థులు కోరిక మేరకు టిడిపి నాయకులు విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు సొంత నిధులతో ప్రొక్లయితో రహదారికి మర్మత్తులు చేయించారు. సోమవారం గుడ్లవల్లేరు టిడిపి నాయకులు ఈడే మోహనరావు మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలోని చింతలగుంట నుండి విన్నకోటకు వెళ్ళే కాల్లగట్లు రోడ్డు గుంతలు కావడంతో మాజీ ఎమ్మెల్యే రావి దుష్టికి తీసుకు వెళ్ళాడం జరిగిందన్నారు. స్పందించిన రావి వెంటనే పొక్లయితో రొడ్డుకు మర్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడుసుమిల్లి రామ్మోహన్, బెజవాడ వెంకయ్య, అబ్దుల్ కరీమ్, ఈడే నాగార్జున, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, వేముల కొండ, పోసిన గోపి, ఏకుల కొండ, వారా దావీదు, లుక్కా నాగరాజు, లంకా నాగభూషణం, బెజవాడ నరసింహారావు, రామతుల్లా, మహమ్మద్ బాజీ, మజబులు, బెజవాడ సుబ్బయ్య, ఈడే కోటేశ్వరరావు, ఈడే భీమేష్, బెజవాడ విగ్నేష్,యార్లగడ్డ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ సోమవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం 2 పరిధిలో గత నాలుగున్నర ఏళ్లలో అభివృద్ధి విషయమై జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కి "జగనన్నే ఎందుకు కావాలంటే" గత ప్రభుత్వాలు కానీ పాలకుల గాని ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారని అన్నారు .వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చి అశేష ఆంధ్రుల విశేష అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. మరోసారి తనను ఆశీర్వదించి దీవించాలని ఎమ్మెల్యే సభాముఖంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, చీకుర్తి వరప్రసాద్, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, ఎమ్మార్వో వి నాగభూషణం, ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు గ్రంథాలయాలను వాటిని సద్వినియోగపరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మొవ్వ సిడిపిఓ పి భానుమతి పిలుపునిచ్చారు. ఈనెల 14 నుంచి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన 56వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం మొవ్వతృతీయ శ్రేణిగ్రంథాలయంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు సమాజంలో ఉన్నత స్థాయిలో కొనసాగుతున్న పలువురు అధికారులు, పలువురు సేవాతత్పరులు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రంథాలయాలలో కాంపిటేటివ్పుస్తకాలు చదువుకున్న వారిలో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఆ బాటలో పయనించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణకుమారి పర్యవేక్షణలో కొనసాగిన ఈ కార్యక్రమానికి మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎండి మహమ్మద్ జాకీర్ అధ్యక్షత వహించగా సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, పంచాయతీ పాలక మండల సభ్యురాలు మండవబేబీ సరోజని, వియస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ పాలకులు డాక్టర్. తోడేటిశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ అభినందనీయం : సీఐ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ జీవావత్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను భాగంగా వ్యాసరచన, వక్తిత్వం, క్విజ్, దేశభక్తి, చిత్రలేఖనం తదితర పోటీలలో విద్యాలయ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు అన్ని విభాగలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించడం అభినందనీయమని 2టౌన్ సి.ఐ తులసీధర్ అన్నారు. సోమవారం స్థానిక విద్యాలయ ఇంగ్లీషు మీడియంలో విద్యార్థు లను అభినందించే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 2టౌన్ సి.ఐ తులసిధర్ పాల్గొని విద్యార్థులను అభినం దించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్స్ బొప్పన వెంకట విజయ భాస్కర్, శాంతిలతో కలసి ఆయన మాట్లాడుతూ విద్యాలయ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్తజాన్ని కల్గించే ఇటువంటి పోటిలు శారీరక, మానసిక పెరుగుదలకు దోహదపడత యన్నారు. నరెడ్ల చరిత, బుర్ర రేష్మశ్రీ, బొర్రా సంహితప్రియ, జాస్తి హరిచందన, మూడ్దేల్ల పునీత్, కాగిత రిశ్వ, అన్నం ధనుష్, గున్ను గణేష్, అబ్దుల్ నజీర్అక్రమ్, రోహిత్, కుప్పిల కృష్ణమణి కుమార్, అనాదుల పవన్కుమార్, బుడుమూరి పవన్దుర్గారావు, మూడేడ్ల ఆశ్రిత, అబ్దుల్ రేహాన్,పతకమూరి లక్ష్మీసాయి చేతన, రాజా వినీలలు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-పమిడిముక్కల : నాటి గ్రంథాలయాలు నేడు అక్షర లక్షల సంపదని సి.డి.సి.చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు అన్నారు. సోమవారం గురజాడలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గురజాడ మాజీ.సర్పంచ్ గురజాడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఉద్యోగం సంపాదించాలంటే అర్హత తగ్గ పుస్తకాలు గ్రంథాలయాల్లోనే దొరికేవని ఇప్పటిలాగ కోచింగ్ సెంటర్లు లేవని అన్నారు.జడ్పిటిసి యేనుగ వెంకట రమణ కుమారి మాట్లాడుతూ యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాగ పమిడిముక్కల గ్రంథాలయం లో యంపిడిఓ విఠల్ పాల్ ఎస్ఐ కిషోర్ కుమార్ లు వారోత్సవాలలో విద్యార్థులకు నిర్వహించిన పలుపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ ఎ.పి.అధ్యక్షులు జంపాన శ్రీనివాస గౌడ్,జంపాన పూర్ణిమ , సాలార్ షరీఫ్ బి.శ్రీనివాసరావు (పమిడిముక్కల) లు పాల్గొన్నారు.

స్పందనకు నాలుగు అర్జీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నాలుగో అర్జీలు అందాయి. కూచిపూడి దక్షిణ దళితవాడలో స్మశానం సర్వే చేయాలని, మొవ్వలో స్థలం సర్వే కోసం, బార్లపూడి, పాలంకిపాడు గ్రామాల నుంచి పట్టాదారు పాస్ పుస్తకం కోసం సంబంధిత రైతులు అర్జీలు దాఖలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-చల్లపల్లి : తెనాలిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో సబ్ జూనియర్స్, ఆరవ కెడిట్ పోటీల్లో చల్లపల్లికి చెందిన సుబ్బు తైక్వాండో అకాడమీ విద్యార్థులు ఐదుగురు ప్రతిభను చాటారు. కెడిట్ ఫైట్ యు-61 విభాగంలో యార్లగడ్డ ధనసాయి వెండి పతకం సాధించాడు. యు-65 విభాగంలో బి.రాఘవేంద్ర రజత పతకం సాధించాడు. కెడిట్ పూంసే విభాగంలో కె. లాస్యశ్రీ, మనోజ్ఞ, సాత్వికలు రజత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్ సుబ్బు తైక్వాండో అసోసియేషన్ పెద్దలు అభినందించారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ నెల 14 వ తేది నుండి 19 వ తేది వరకు జరిగిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, కథలు చదవడం, చెప్పడం, వ్యకృత్వ పోటీలు, క్విజ్ మరియు చెస్ పోటీలు, క్యారమ్ బోర్డులు, మహిళలకు నిర్వహించిన మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిధులుగా హాజరైన ప్రజా ప్రతినిధులచే విజేతలకు మెరిట్ సర్టిఫికేట్లు కూడా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, విజ్ఞాన విహార ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ నాగ సూర్య తేజ, డాక్టర్ సి ఆర్ నాగ శంకర ఆనంద్, ఎం.పి.టి.సి తోట గణేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో మిగిచాయని పెదపారుపూడి గ్రంథాలయ అధికారిణి ఎం వి ఎస్ లక్ష్మి, యలమర్రు గ్రంథాలయ అధికారి పి రవిచంద్ర, వెంట్రప్రగడ గ్రంథాలయ అధికారి ఎస్ రహీం లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గోగం సురేష్ హాజరయ్యారు. ఈ విషయమై ఎంపీపీ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, ఎంఈఓ వి సురేష్, ఈవోపీఆర్డి వంగ శ్రీనివాస్ (వంశీ), వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సర్పంచ్ సప్పిడి సమీరా, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైనాయి. మిషన్ల ద్వారా కోసి నూర్చి ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఆన్లైన్లో కేటాయించిన మిల్లులకు ఆయారైతులు లారీల ద్వారా పంపించే పనిలో నిమగ్నమైనారు. ఈ తోలకాలను మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మొవ్వ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సూరపనేనిశ్యామల, మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ పరిశీలించారు. అలాగే ఆయా సచివాలయాల వ్యవసాయ శాఖ సహాయకులు జే కుమార సోమేశ్వర్, దగానిసృజన, జె నృపేన్,చక్రవర్తి, ఎం. ప్రత్యూషల సహకారంతో కొనుగోలు కేంద్రాల సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పర్యవేక్షించారుదీనిలో భాగంగానే కూచిపూడి, కోసూరు, పెడసనగల్లు, భట్ల పెనుమర్రు గ్రామాల నుంచి ఒక్కొక్క సచివాలయం నుంచి200 క్వింటాళ్ల చొప్పున రెండు రోజులు వ్యవధిలో మిల్లులకు సరఫరా చేశారని మండల వ్యవసాయ అధికారి శివప్రసాద్ సోమవారం తెలిపారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణకు దోహదపడాలి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రపంచానికి భారతదేశంలోని ఆవిష్కరణలు కొన్ని దశ దిశ నిర్దేశింపజేశాయని 2టౌన్ సిఐ తులసీదర్ అన్నారు. సోమవారం షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.ఐ తులసిధర్ వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను ప్రముఖ న్యాయవాది సూరపనేని వెంకటపాండురంగారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సూరపనేని తేజోకృష్ణ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బిరం వెంకటరమణ, డి.ఆర్.బి ప్రసాద్, అవిరినేని వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది టి.ప్రవల్లిక, బి.డి.సిలు ఆశాజ్యోతి పాల్గొన్నారు.

'బాబుష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని పద్దారాయుడు తోట శివారు రాచర్ల పాలెం, కోళ్ల పాలెంలలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా మాట్లాడుతూమహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి పేదలను దోచుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి ఇంకా పేదల మనిషి అని చెప్పుకునే అర్హత ఉందా? అని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని గద్దె దించేందుకు తమతోపాటుప్రజలు సమాయత్తమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాసు, గ్రామమాజీ సర్పంచ్ బత్తిన శ్రీనివాసరావు, క్లస్టర్ఇంచార్జి యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిన మురళి, పార్టీ నాయకులు యార్లగడ్డ చందు, బత్తిన వీరబాబు, తోట నాగరాజు, తోట అర్జునరావు, తోట చంటి, మురారి నాగేశ్వరరావు, కొనకళ్ళనాగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కరువుపై ప్రభుత్వం మొద్దునిద్ర

సీపీఐ చేపట్టిన 30 గంటల దీక్ష ఉద్దేశ్యాన్ని చెప్పకనే చెప్పేలా ప్రదర్శించిన ఎండిపోయిన పంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూత, పిందెలు, కాయలతో నిరుపయోగంగా మారిన ఎండిన పంటలను చూసి కరువు పరిస్థితి ఎలా ఉందో పొలాలకు వెళ్లకుండానే కళ్లకు కట్టింది. రాష్ట్రంలో వివిధ జిల్లాలో పంట పొలాల దుస్థితిని నాయకులు వివరించినప్పుడు రైతుల దయనీయ స్థితి ఆందోళన కలిగించింది. ఆహారం లేకపోతే మనుషులు, పశువులు, పక్షులు ఇతర జీవరాశుల గతి ఎలాంటి మారుతుందో వివరించారు.

విశాలాంధ్ర-విజయవాడ : కరువుతో రాష్ట్రం విలవిలలాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా మొద్దు నిద్రపోతుందని వక్తలు అన్నారు. వర్షాభావంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని, కృష్ణా జలాల పునఃపంపిణీపై కేంద్రం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో 30 గంటల నిరసన దీక్షలో వారు పాల్గొన్నారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో సోమవారం దీక్షను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేస్తే కృష్ణాడెల్టా ఆయకట్టులో పంటలు వేసుకునే అవకాశం ఉండేదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రంలో నీరుంటే కరువు ఉండదు. కరువు ఉంటే నీరు లేనట్లు ఈ రెండు సమస్యలపై పోరాడాల్సి వస్తుందన్నారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు రావని నిపుణులు ముందుగా చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో 410 మండలాలు డ్రై స్పెల్‌గా గుర్తించటం జరిగిందన్నారు. అయినా వ్యవసాయ శాఖ, హార్టీకల్చర్, రెవెన్యూ శాఖలు సమీక్ష చేయలేదని విమర్శించారు. సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్యతో పాటు వివిధ జిల్లాల కార్యదర్శులు, విజయవాడ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ దీక్ష ఏర్పాట్లను సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న ప్రజానాట్య మండలి గీతాలు:

30 గంటల నిరసన దీక్ష సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రనాయక్, చిన్నం పెంచలయ్య బృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నారు. రైతు సమస్యలు, గ్రామీణ జీవన విధానం, వ్యవసాయ కూలీల పని విధానాన్ని వివరిస్తూ సాగిన గీతాలు ఆలోచింపజేశాయి. డప్పు దరువుకు అనుగుణంగా చిందులు వేస్తూ శిబిరంలో జోష్ నింపారు. దీక్షలో పాల్గొన్న కొందరు ఉత్సాహంతో గొంతు కలపటంతో పాటు హావభావలు ప్రదర్శించి కళాకారులను ప్రోత్సహించారు.

ప్రత్యేక ఆకర్షణగా ఎండిన పంటలు:

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రేపు జరగాల్సిన పలస్తీనా సంఘీభావ ప్రదర్శన వాయిదా

విశాలాంధ్ర-విజయవాడ : పలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఈ నెల 22 తేదీన విజయవాడలో తలపెట్టిన ప్రదర్శన కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయటం జరిగిందని పలస్తీనా సంఘీభావ కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎప్పుడు జరిగేది మరల తేదీ ప్రకటించటం జరుగుతుందని పేర్కొంది.

పౌష్టికాహారానికి రూ.38 లక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేదల ఆరోగ్య సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడు కార్పొరేట్ సంస్థలు అందిస్తున్న సహకారం, కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభాను ఆధ్వర్యంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును కలిసి టీబీ వ్యాధిగ్రస్తుల సహాయార్థం రూ.38 లక్షల ఆర్థిక సహకారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాది గ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు జగ్గయ్యపేట నియోజకవర్గం, ముక్త్యేశ్వరపురంలోని కొహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద రూ.38 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావటం స్ఫూర్తి దాయకమన్నారు. జిల్లాలో సుమారు 3 వేల మంది టీబీ వ్యాధి గ్రస్తులైన 700 మందికి పీఎం టీబీ ముక్తి భారత్ అభియాన్ పథకం కింద రూ.500, పౌష్టికాహారం, మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు జిల్లా అధికారులు సుమారు 100 మందికి ఒక్కొక్కరికి నెలకు రూ.700 విలువగల పోషకాహార కిట్లును 6 నెలల పాటు క్రమంతప్పకుండా అందజేయడం జరిగిందన్నారు. 2025 నాటికి జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. కొహెన్స్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్ జిల్లాకు రూ.38 లక్షలతో పాటు మరో రూ.40 లక్షలు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి అందజేయనుండటం అభినందనీయమన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేదల ఆరోగ్య, ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్ ఆంధ్రా సీఈవో శివశంకర్, కోహెన్స్ లైఫ్సైన్సెస్ ఆపరేషన్స్ వాడీ ఎంఎస్ఎన్ రెడ్డి, సీఎస్ఆర్ హెడ్ మూర్తి, కార్పొరేట్ అఫైర్స్ సీనియర్ జీఎం బాలాజీ మహేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు పూర్వవైభవం : నందమూరి లక్ష్మీపార్వతి

విజయవాడ-విశాలాంధ్ర (చిట్టినగర్): తెలుగు పుస్తకానికి విశ్వఖ్యాతిని తేవటానికి తెలుగు అకాడమీ విశేష కృషి చేస్తుందని ఆ సంస్థ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా హనుమంతరాయ గ్రంథాలయంలో పార్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయోద్యమానికి పూర్వ వైభవం తేవటానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు అన్ని గ్రంథాలయాలలోనూ అందుబాటులోకి తెస్తానని హామీనిచ్చారు. ఇంటింటా తెలుగు పుస్తకాలు కొలువుతీరాలఅన్నారు . ఇంకా ఈ సభకు డోగిపర్తి శంకర్రావు అధ్యక్షత వహించారు. డాక్టర్ రావి శారద, డాక్టర్ జి వి ఏ ఆర్, డాక్టర్ ఎం ఆర్ ఎస్ ప్రకాశరావు, రామోజు, మోహన్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నీలం దుర్గారావు, బెల్లపు బాబ్జి, అజయ్ ప్రభృతులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : బాలల హక్కులను పరిరక్షించి బంగారు భవిష్యత్తును అందించడంతో పాటు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రణాళికా బోర్డు రాష్ట్ర వైస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఎంబీ భవన్‌లో చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాలల హక్కు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న బాలల హక్కుల చట్టాలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడే చిన్నారులకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. పేదరికంలో ఉన్న బాలల జీవితాల్లో వెలుగులు నింపి ఉన్నత స్థితికి చేరుకునేలా చూడాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషిచేయాలన్నారు. బాల్య వివాహాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నప్పటికీ అక్కడక్కడ చోటుచేసుకుంటున్న ఘటనలను అరికట్టాల్సిన అవసరం మహిళా శిశు సంక్షేమం, పోలీసు, రెవెన్యూ శాఖాధికారులపై ఉందన్నారు. బాలల హక్కులు, చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏడీసీపీ వెంకటరత్నం, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, ఎస్సీపీసీఆర్ సభ్యులు రాజేంద్రప్రసాద్, దిశ ఏసీపీ వీవీ నాయక్, సైకాలజిస్టు కృష్ణకుమారి, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ పీడీ ఫ్రాన్సిస్, ఐసీడీఎస్ సీడీపీవోలు మంగమ్మ, నాగమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఏపీఎస్ఆర్ఎంసీ, సీవీఆర్, వీఎం రంగా మెమోరియల్ బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

7న మాదిగల సామాజిక న్యాయ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇన్ఫామ్ సంస్థ విద్యావంతులచే స్థాపించి పది సంవత్సరాలు అయిన సందర్భంగా డిసెంబర్ 7న తాడిగడపలో ఉన్న అనుమోలు గార్డెన్స్‌లో మాదిగల సామాజిక న్యాయ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఇన్ఫాం ఇంటర్నేషనల్ అధ్యక్షులు గెద్దం బాపి రాజు తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్ఫామ్ వినూత్నంగా మాదిగ సంపదను గ్రామాలకు అనుసంధానం చేస్తూ సెమినార్ లు పల్లెలను పలకరిద్దాం,పల్లె బస ద్వారా చైతన్య పరచడానికి పది సంవత్సరాలుగా పనిచేస్తుందని, చట్టసభల్లో సమాన అవకాశాలు, ఏజెన్సీలో మాదిగలు-స్థితిగతులు, మాదిగల అభివృద్ధి కోసం ఐఎంసిటిఐ (ఇంటర్నేషనల్ మాదిగ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ) తెలియజేశారు. అనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఏంపీలు,మంత్రులు,ఎమ్మెలే ఇరత ప్రజాప్రతినిధులు తరలివస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫామ్ సలహాదారులు మహాసభ సాంస్కృతిక ,ఇన్ఫామ్ సర్పంచుల కన్వీనర్ శీలం రంగారావు,అరుంధతి బంధు సేవా మండలి రాష్ట్ర అధ్యక్షులు సాయి ప్రసాద్,కార్యక్రమ కమిటీ కన్వీనర్ రాయల గోపి తమిర్చి బ్రహ్మయ్య,ఎర్రసాని శ్యామ్ ప్రసాద్,శీలం శ్రీరాములు,మాజీ ఎంపీపీ నిమ్మకూరి కిరణ్ , బేడ బుడగ జంగం జాతీయ అధ్యక్షులు వనమా నాగేశ్వరరావు,పెనుమత్స శేఖర్,బేగ్, తాళ్లూరి అజయ్ కమిటీ కన్వీనర్ పింగిలి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరా

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం ఆంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలనే ప్రధాన ద్యేయంతో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని నాగులూరు గ్రామంలో రూ. 2.7కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులూరు ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. నూతనంగా నిర్మించిన సచివాలయం-2 పరిధిలోని రాఘవాపురం గ్రామంలో నూతనంగానిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఈక్రాప్ బుకింగ్, రైతు సంక్షేమ పథకాల అమలుతో రైతు భరోసా కేంద్రాలు పారదర్శకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు అంతర్జాతీయ ఖ్యాతీని గడించాయన్నారు. ఈకార్యక్రమంలో మైలవరం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రెడ్డిగూడెం జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య, రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిగూడెం మండల రైతు సమాఖ్య అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరెడ్డి(పెదబాబు), మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బొలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణీతో పాటు పలువురు వైసీపీ శ్రేణులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జీరో డోర్ నెంబర్ ఓట్లను గుర్తించాలి: శ్రీనివాస్

విశాలాంధ్ర-వీరులపాడు: జీరో డోర్ నెంబర్ చిరునామా గల ఓటు గుర్తింపు కార్డులను గుర్తించాలని వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాస్ కుమార్ డిమాండ్ చేశారు.జీరో డోర్ నెంబర్ ఓటు గుర్తింపు కార్డులను గుర్తించి సరైన పత్రాలు లేని ఓట్లను తొలగించాలని వీరులపాడు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి కొంద్రగుంట మండల తహశీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటువంటి ఓట్లు వందకు పైగా ఉన్నాయని, కొన్ని గ్రామాలలో బిఎల్వోలు అందుబాటులో ఉండటం లేదని ఆయన అన్నారు.జీరో డోర్ నెంబర్ చిరునామా గల ఓటు గుర్తింపు కార్డులను గుర్తించి సరైన పత్రాలు లేనిచో ఆ ఓట్లను తొలగిస్తామని డిటి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగనే.. వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్ళీ ఎందుకు కావాలనే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి. స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో 35,37,39 డివిజన్లలో సోమవారం నాడు జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన పేదలకు లబ్దిని వివరించే బోర్డును ఆవిష్కరించి, సచివాలయం పరిదిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పెద్దలతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఈ 4 ఏళ్లలో చేసిన మంచిని తెలుపుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మన్నెమ్మ, 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, మనోజ్ కొఠారి, గౌస్ మొహిద్దీన్, యశోధర్, కేసరి కృష్ణారెడ్డి, గ్రంది బుజ్జి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 91 ఫిర్యాదులు

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): పోలీసు స్పందనకు 91 ఫిర్యాదులు అందాయి. ఎన్టీఆర్ జిల్లా ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు రూరల్ డి.సి.పి. అజిత వేజెండ్ల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలు 24 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు 14 ఫిర్యాదులు, సివిల్ వివాదాలు 21 ఫిర్యాదులు, వివిధ మోసాలకు 13 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం 05 ఫిర్యాదులు, బైక్ దొంగతనం 01 ఫిర్యాదు, త్వరిత గతిన పరిష్కరించాల్సిన కేసులకు 01 ఫిర్యాదు ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలు12 ఫిర్యాదులు, మొత్తం91 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించారు.

ఇద్దరు నగర బహిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పోతిరెడ్డి రంగారెడ్డి, అరిపిల్లి వెంకటేష్ ల నగర బహిష్కరణను పొడిగిస్తూ ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా చేయడం, మత్తుపదార్థాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు చెందిన పోతిరెడ్డి రంగారెడ్డి ఏ కోటిరెడ్డి (38), అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన అరిపిల్లి వెంకటేష్ ఏబొజ్జా(30)ను మరో ఆరు నెలలపాటు నగర బహిష్కరణ పొడిగిస్తూ సీపీ ఆదేశాలు ఇచ్చారు.

బస్సులోనే ప్రయాణికుడు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. ఈ ఘటన విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విజయవాడ నుంచి గన్నవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కూర్చున్న సీటులోనే మృతి చెంది ఉన్నాడు. దీంతో ఆర్టీసీ డ్రైవర్ బస్సును పక్కకు ఆపి పరిశీలించారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అతని వద్ద దొరికిన పత్రాలు ఆధారంగా పెద్దవుటపల్లికి చెందిన సుభానీ(30)గా పోలీసులు గుర్తించారు. కొంత కాలంగా గుండెసమస్య వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది.

విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసి వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ బహుతులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణీ, ఎంపీటీసీ కుపిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ వెంకయ్య, జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల, గీతాంజలి హైస్కూలు ప్రిన్సిపాల్ మల్లిఖార్జునరెడ్డి, నారాయణ హైస్కూలు శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు, డి. విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వీరులపాడు: గ్రంథాలయ వారోత్సవాలను వీరులపాడు మండలంలోని వీరులపాడు గ్రామంలో ముగింపు కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు సిపిఐ సీనియర్ నాయకుడు వట్టి కొండ చంద్రమోహన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మందూరి ప్రకాష్ రావు, గ్రంథాలయ సిబ్బంది లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై టీడీపీ నేతల హర్షం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బెయిల్ రావడం పై తెలుగుదేశం ఎ. కొండూరు మండల అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి టీడీపీ నేతల ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రపురం గ్రామంలో కార్యకర్తల సమక్షంలో భణసంచ పేల్చి మిఠాయిలు పంచి పెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణా రెడీ మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలను చెయ్యబట్టే ఈ రోజు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు కు బెయిల్ రావడం జరిగింది అని అన్నారు త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంల కేసులు నుండి కూడా బయటకు వస్తారని రానున్న 5 నెలల్లో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో వైసీపీ ని గద్దె దించడమే ధ్యేయంగా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్తలు సైనికుల్ల పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని శాశ్వత రాజధాని నిర్మాణం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు రామచంద్రపురం గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసరావు వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఒంటేరు రామారావు షేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు రాజ్యాధికారమే లక్ష్యం : బీఎస్పీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: బడుగులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తోందని ఆపార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఇంటింటికీ బహుజన సమాజ్‌వాదీ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొర్లమండ పంచాయతీలో పలు గ్రామాల్లో సోమవారం ప్రచారయాత్ర నిర్వహించారు. దళిత, బీసీ, మైనార్టీ, గిరిజన వర్గాలకు బీఎస్పీ అధికారం లోకి రావటంద్వారానే రాజ్యాంగఫలాలు అందుతాయని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆయా వర్గాలంతా బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఆదుమిల్లి మల్లయ్యస్వామి, బట్టగాని కమలాకరరావు, అమర్నాథ్, బేబి, కృష్ణవేణి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

కొర్లమండలో వైసీపీ కార్యక్రమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మళ్లీ జగనే అధికారంలోకి ఎందుకు రావాలంటే కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు సోమవారం కొర్లమండ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ పతాకాన్ని విష్కరించి, పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, అనుమోలు శివబాజి, పిల్లి మెర్సీ వనజాక్షి, నెక్కళపు వసుంధర, దేవరం విజయకుమారి, భూక్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం గంపలగూడెం 56వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు సర్పంచి కోటపుల్లమ్మ, ఎన్టీఆర్ కాలనీ స్కూలు ఉపాధ్యాయులు మోహన్‌రావు, ఎంపీపీ స్పెషల్ స్కూల్ ఉపాధ్యాయులు ఐలూరి బుద్ధారెడ్డి గ్రంథాలయ అధికారి సంకర. నాగేశ్వర రావు పాల్గొన్నారు. మండలంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో సర్పంచ్ సంగెపు. లలిత ,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి వి శేషిరెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రంథాలయ అధికారి జె. శ్రీలత, పాల్గొన్నారు.

విద్యా ప్రణాళికలకు సమావేశం

విశాలాంధ్ర-వీరులపాడు: పాఠశాల గ్రామ విద్యా ప్రణాళికలు తయారుచేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్ నందు కోటేరు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో గ్రామస్థాయి, పాఠశాల స్థాయి విద్యా ప్రణాళికలు తయారు చేయుటకు సంబంధించిన సూచనలు చేశారు. ఈ ప్రణాళికలకు సంబంధించి ఈనెల 21, 22 తేదీలలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ఎంఈఓ కెనడి మాట్లాడుతూ పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించి గ్రామ సభలలో అన్ని విషయాలు చర్చించి సిఫార్సు చేసిన వాటిని క్రోడీకరించి మండల విద్యా ప్రణాళికను తయారు చేస్తే 2024-2025 సంవత్సరంలో శాంక్షన్ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు, ఎం ఆర్ సి సిబ్బంది అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అరిగెల సుందరమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది, ఇప్పటివరకు జరిగిన 8 సర్వసభ్య సమావేశాల్లోగ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న పలు రకాల సమస్యలు ప్రభుత్వం నుంచి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఆశించిన మేర పరిష్కారం లభించకపోవడంతో తొమ్మిదో సభ్య సమావేశంలోనైనా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజా ప్రతినిధులు ఆశాభావాన్ని సమావేశంలో వ్యక్తపరిచారు. అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, ఎత్తిపోతల పథకాలు నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో రైతుల పరిస్థితి ఆశించినంతగా లేదని, నందిగామ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించేందుకు సంబంధిత అధికారులు త్వరలో చూపాలని సమావేశంలో సభ్యులు తెలిపారు. గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులకు మొరపెట్టుకున్న సమస్యలను ఎమ్మెల్యేలు జగన్మోహన్రావు స్వామినేని ఉదయభాను ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులు కు తెలియజేసి పరిష్కారం చేస్తారని ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో తమ ఆశాభావాన్ని అధికారులకు మొరపెట్టుకున్నారు, సమావేశంలో జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరావు, వైస్ ఎంపీపీ ఆవుల రంగ,ఎంపీడీవో శ్రీనివాసరావు, పిఓపిఆర్డి పద్మజ్యోతి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పారిశుధ్య కార్మికులు సేవలు వెలకట్టలేనివని విజయవాడ 27వ డివిజన్ కార్పొరేటర్, ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ ఛైర్మన్ కొండాయగుంట మల్లీశ్వరి బలరామ్ అన్నారు. సోమవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు రాత్రనక, పగలనకా ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు ఎంత చేసినా తక్కువేనని పేర్కొన్నారు. ప్రభుత్వ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రధాన్యత ఇస్తుందని చెప్పారు. సిబ్బంది కలిసి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌టీవిఆర్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తయారీ విధానం పరిశీలించారు. భోజనం నాణత్య పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కొండాయగుంట రాము, పోతుల విల్సన్, రాజు, డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, సాయి, స్కూల్ ప్రిన్సిపాల్ సూర్యప్రభ, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MUNAGANURI NAGA PAVANI (Old Name), W/o. Munaganuri Venkata Subba Rao, R/o. D.No. 38-1-22, F-512 Indira Towers Punnamma Thota, Vijayawada 520002, NTR Dist., A.P. I, declare that I have changed my name as **DESU NAGA PAVANI** (New Name). Hereafter my name is known and called as **DESU NAGA PAVANI.**

CHANGE OF NAME

I, **V.N.S. SUNEETHA MUDUNURI** (OLD NAME), **W/o. BODDAPATI RAMAKRISHNA**, R/o. D.No. 42-2/1-195A, 2nd Line, Devi Nagar, Vijayawada, NTR District, A.P. have Changed my name to **VENKATA NAGA SATYA SUNITHA BODDAPATI** (NEW NAME), Henceforth, I will be Known as **VENKATA NAGA SATYA SUNITHA BODDAPATI**

వైద్యుల సేవలు గ్రామాలకు విస్తరించాలి

-పి.వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ ప్రారంభోత్సవంలో వెంకయ్యనాయుడు పిలుపు

-అత్యాధునిక వైద్య ప్రమాణాలతో పీవీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఉభయ గోదావరి జిల్లాల్లో తనదైన శైలిలో ఎందరికో విస్తృతమైన వైద్య సేవలు అందించిన డాక్టర్ పి.వెంకట్ రామ్ చౌదరి నేతృత్వంలో నగరంలోని పటమట సోనోవిజన్ సమీపంలో అత్యాధునికంగా నిర్మించిన పి.వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌ను మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైద్య రంగానికి విజయవాడకు ఎనలేని సంబంధ బాంధవ్యం కలిగి ఉందని, విజయవాడలో ఎంతో సుప్రసిద్ధులైన వైద్యులు ఉన్న నేపథ్యంలో అన్ని రకాల వైద్య సేవలను అందించడం నగరానికే గర్వకారణమన్నారు. వైద్యులు సేవాభావంతో పనిచేయాలన్నారు. యువకుడైన డాక్టర్ పి.వెంకట్ రామ్ చౌదరి నేతృత్వంలో పేదలకు మరియు గ్రామీణ ప్రాంతాలకు తమ వైద్య సేవలు మరింతగా విస్తరించాలని సూచించారు. 24గంటలూ అందరికీ అందుబాటులో సూపర్ స్పెషలిస్టలచే అత్యాధునిక వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్ పి.వెంకట్ రామ్ చౌదరిని అభినందించారు. డాక్టర్ పి.వెంకట్ రామ్ చౌదరి మాట్లాడుతూ, గడచిన దశాబ్ధ కాలంగా ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రజలకు సేవాతత్పరతతో కూడిన వైద్య సేవలు అందరికీ అందించానని అదేవిధంగా విజయవాడ మహానగరం దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తన వైద్య సేవలను కోస్తా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం విజయవాడలోని పటమట ప్రాంతంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన పి.వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో ఆర్థో, జనరల్ మెడిసిన్ , గైనకాలజి, పల్మనాలజి, యూరాలజి వంటి చికిత్సలకు అత్యాధునిక వైద్య సేవలు లభిస్తాయని తెలిపారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ స్టేట్ మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేత, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, వైయస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, నగరంలోని ప్రముఖ వైద్యులు, రాజకీయ నేతలు, వ్యాపార వేత్తలు విచ్చేసి పి.వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ అధినేత డాక్టర్ వెంకట్ రామ్ చౌదరిని అభినందించారు.

ఈనో చూవీ బైట్స్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఈనో అనువైన యాంటాసిడ్, ఈనో చూవబుల్ బైట్స్ ను టాంగీ లెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి, బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ. ఈనో చూవబుల్ బైట్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 1000 మి.గ్రా ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా, ఇది ఒక నిమిషంలోపు ఎసిడిటీపై పని చేస్తుంది. ఇది సింగిల్స్ పిల్లో పౌచ్, 10ల ప్యాక్, 30ల ప్యాక్ మూడు ఎస్‌కెయులలో లభిస్తుంది.

కొంపల్లిలో రూ. 1400 కోట్ల పెట్టుబడితో అపర్ణగ్రీన్ స్కేప్స్ ను ఆవిష్కరించిన అపర్ణకన్ స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణ భారతదేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులోని కొంపల్లిలో ఉన్న తమ అల్ట్రా-లగ్జరీ రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అపర్ణ గ్రీన్ స్కేప్స్ స్కేప్స్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. . ఈ ప్రత్యేకమైన గేటెడ్ కమ్యూనిటీ 13 ఎకరాల విస్తీర్ణంలో ఉంది, 768 ప్రీమియం అపార్ట్ మెంట్లు 3, 4 మరియు 5 %దీఎఖ% విశాలమైన లేఅవుట్ లతో 3356 ఏస్ఫటి నుండి 5100 ఏస్ఫటి విస్తీర్ణం లో ఉన్నాయి.ఈ ప్రారంభంతో, అపర్ణ కన్స్ట్రక్షన్స్, తమ కార్యకలాపాలు ప్రారంభం నుండి 60 కంటే ఎక్కువ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ లను విజయవంతంగా ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది.ఈ నూతన ప్రాజెక్ట్ గురించి అపర్ణకన్ స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ, " ఆర్థిక సంవత్సరం 2024 మొదటి అర్థ భాగం మాకు చాలా గొప్పగా జరిగింది. మా తాజా ఆవిష్కరణ అపర్ణ గ్రీన్ స్కేప్స్ మార్కెట్, ప్రీమియం గృహ కొనుగోలుదారుల విభాగంపై మా విశ్వాసానికి ప్రతిబింబం గృహాలను రూపొందించడంలో మా అచంచలమైన అంకితభావాన్ని వెల్లడించారు.

విజయవాడలో సందడి చేసిన తికమక తండా చిత్ర యూనిట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలో తికమక తండా చిత్ర యూనిట్ సందడి చేసింది. ఎమ్మెల్యేలు, మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మల్లాది, వెలంపల్లిలు మట్లాడుతూ యువ హీరోలు తిరుపతి రామకృష్ణ, హరికృష్ణ లు నటించిన తిక మక తండా సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొనుందని అన్నారు. కోడూరుకు చెందిన టిఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు కుమారులు రామకృష్ణ, హరికృష్ణ జంటగా నటించిన తిక మక తాండకు సంబంధించిన ట్రైలర్ ను ఎమ్మెల్యేలు విజయవాడ బొబ్బూరి గార్డెన్స్ లో ఓ కార్యక్రమంలో తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర యూనిట్ సినిమాకు సంబంధించిన విశేషాలను నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఎమ్మెల్యేలకు వివరించారు. హీరోలు తిరుపతి రామకృష్ణ హరికృష్ణ హీరోయిన్ రేఖ నిరుష పాల్గొనగా, ఈ కార్యక్రమంలో 50 వేల మంది పైగా ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తికమక తాండ సినిమా ట్రైలర్ను విజయవాడ పశ్చిమ సెంట్రల్ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు మల్లాది విష్ణువులు రిలీజ్ చేశారు.తికమాక తండా సినిమాలోని ఓ పుత్తడి బొమ్మ అనే పాటను రిలీజ్ చేయగా, ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు ట్రైలర్ చాలా బాగుందని పొత్తడిబొమ్మ సాంగ్ చాలా అద్భుతంగా వచ్చిందని సినిమా యూనిట్ ను అభినందించారు. డిసెంబర్ 15వతేదీన ఈ చిత్రం విడుదల కానుంది.

ఏపీ పోస్టల్ టిటి ఛాంపియన్‌షిప్ లోగో ఆవిష్కరణ

- 22 నుంచి జాతీయ స్థాయి టిటి టోర్నీ

- 15 రాష్ట్రాల నుంచి పాల్గొననున్న 150 మంది క్రీడాకారులు

- విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డి వి ఎస్ ఆర్ మూర్తి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని చిన్నపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం వేదికగా ఈనెల 22 నుంచి ఏపీ పోస్టల్ జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ చాంపియన్షిప్ నిర్వహించనున్నట్లు విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డి వి ఎస్ ఆర్ మూర్తి తెలిపారు. సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మరియు ఆటలు జీవితంలో అంతర్భాగాలన్నారు. తపాలా శాఖ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా, తమ సిబ్బందిలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహిస్తుందనీ తెలిపారు. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో క్రికెట్, క్యారమ్స్, కబడ్డీ, చెస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హాకీ మొదలైన 15 విభాగాలలో సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నమనారు. గతంలో ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ టేబుల్ టెన్నిస్(2017) మరియు బ్యాడ్మింటన్ (2019) విభాగాలలో ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఈవెంట్ లను నిర్వహించిందన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ టోర్నమెంట్ పురుషుల/మహిళల సింగిల్స్, డబుల్స్ మరియు వెటరన్ విభాగాల్లో నిర్వహిస్తామనీ, అస్సాం ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి 15 రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. అన్ని విభాగాలకు సంబంధించిన ఫైనల్స్ 26 వ తేది 3 గంటలకు గంటలకు జరుగుతాయన్నారు. అనంతరం టోర్నమెంట్ లోగోను ఆవిష్కరించారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందనలో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సబ్ కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్, మండల, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాల్లో నమోదవుతున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, తిరిగి మరల నమోదు అవుతున్న అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోనే సమస్యలను పరిష్కరించినట్లయితే మండల, డివిజన్, జిల్లా స్థాయికి అర్జీదారులు వచ్చే అవకాశం ఉండదన్నారు. అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్థం చేసుకొని అర్జీ దారుని సమక్షంలోనే అధికారులతో పరిష్కారం చూపినట్లయితే సంతృప్తి వ్యక్తం చేస్తారన్నారు. ఎక్కువగా నమోదవుతున్న అర్జీలపై సంబంధిత శాఖాధికారులు దృష్టి పెడితే ప్రాథమిక స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డీఆర్‌వో నాగేశ్వరావు, పౌరసరఫరాలు డీఎం వెంకటేశ్వరర్లు, డీఆర్‌డీఏ, హౌసింగ్, డ్వామ పీడీలు శ్రీనివాసరావు, రజినికుమార్, సునీత, వ్యవసాయ శాఖాధికారి నాగమణిమ్మ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ సుమన్, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్ సుమిత్రదేవి పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి లబ్ధి దారునికి పథకాలు అందించేందుకు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కమిటీ సభ్యులతో వర్చువల్ కలెక్టర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి జనవరి 26 వరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, పీఎం జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం విశ్వకర్మ యోజన, పోషన్ శక్తి నిర్మాన్ అభియాన్, జన్ ధన్ యోజన పథకాలను రోజుకు రెండు పంచాయితీల్లో ప్రదార వాహనంతో చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా గ్రామీణ, పట్టణా, ఏజెన్సీ ప్రాంతాల్లో లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన ప్రయోజనం పొందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు జిల్లా స్థాయిలో డీపీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రచారానికి ఉపయోగపడే సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీవో జయచంద్ర గాంధీ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, పంచాయితీరాజ్ ఎస్ఇ నాగేశ్వరరావు, ఫిషరీస్ డీడీ నాగరాజు, అగ్రికల్చర్ జేడీ నాగమణమ్మ పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించండి

స్పందన ద్వారా వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులకు స్వీకరించారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులు పెండింగ్‌లేకుండా, రీ ఓపెన్ కాకుండా ఫిర్యాదు దారుల సంతృప్తి మేరకు పరిష్కరించలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, యూసీడీ పీవో రోహిణి, అమృత్ జేడీ లత, సిటీ ప్లానర్ జుబిన్ సిరన్ రాయ్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు, డిప్యూటీ కమీషనర్ వెంకటలక్ష్మి, ఏడీహెచ్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటి అధ్యక్షులు వసంతకుమార్ అన్నారు. సోమవారం మహిళకు సొసైటీ ద్వారా కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా తమ సొసైటి కృషి చేస్తుందన్నారు. ఇంట్లోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పని చేయాలన్నారు. దీంతో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండాయగుంట రాము, సభ్యులు పోతుల విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య ఎటువంటి విభేదాలు లేవని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి స్వాములు అన్నారు. నాగాయలంక మండలంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడానికి నియోజకవర్గానికి విచ్చేసిన స్వాములు మండల జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం పార్టీలు రెండు కలిసిన తరువాత వైసిపి నాయకులకు మింగుడు పడటం లేదని ఎక్కడికక్కడ ప్రతిపక్ష నాయకులను బయటకు రానివ్వకుండా సమస్యలపై ప్రశ్నించకుండా పోలీస్ వ్యవస్థని ఉపయోగించి ప్రతిపక్షాలు గొంతు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు ఉపయోగపడకుండా వైసిపి నేతలకు మాత్రమే ఉపయోగపడుతుందని, అవనిగడ్డలో ప్రముఖ డాక్టర్ హత్య జరిగి 3 సంవత్సరాలు కావస్తున్న కేసు నేటికి అతీగతి లేదని రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో నియంతగా పరిపాలిస్తున్న ముఖ్యమంత్రికి దీటుగా మంత్రులు దుర్మార్గాలు చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు చూపుతున్న పాత్రికేయులపై కూడా దాడులు జరుగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ రావడం సంతోషించతగ్గ విషయం అని నిజమే ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. రాధారంగా మిత్ర మండలి నాయకులు బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, కృష్ణాజిల్లాకు మోహనరంగా పేరు పెట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల మంది అర్జీలు సమర్పించినప్పటికి రంగా పేరును ప్రజల నుండి దూరం చేయాలని జిల్లాకు పేరు పెట్టకుండా వైసిపి నేతలు అడ్డుకున్నారని, జనసేన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత మచిలీపట్నం జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టడం ఖాయం అన్నారు. అవనిగడ్డలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకొని ఘటనలు జనసేన వీరమహిళలపై ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు ప్రత్యక్షంగా దాడిలో పాల్గోనడం హేయమని దాడిలో గాయపడిన వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎం.పి.టి.సి సభ్యులు కటికల వసంత్, బొప్పన బాణు, తోట ఆంజనేయులు, సనకా గోపాలరావు, మునిపల్లి శ్రీలక్ష్మీ, అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ , గుగ్గిలం అనీల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మండల పరిధిలోని శివాలయాలలో కార్తీక మాసం లో మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు తెల్లవారు జామున నుండే తలస్నానం చేసి శివాలయలో దీపారాధన చేసి, తులసి పూజ గావించి, స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకాటాక్షలకు పాత్రులైనారు. తెల్లవారుజామున నుండే శివాలయలలో భక్తులతో కిటకిటలాడాయి శ్రీ శివ సాయి క్షేత్రం ఆలయంలో ఉన్న జంట నాగేంద్ర స్వామి వద్ద పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ, స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించున్నారు.

చల్లపల్లిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. స్థానిక నారాయణరావు నగర్ లో ఆరవ వార్డు పరిధిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టోగా గతంలో చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేశారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజలకు తెలియచేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ.. జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి, మోర్ల శివ, బూత్ ఇన్చార్జిలు పఠాన్ జిలానీ, గుడివాక పుండరీకాక్షుడు, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ నబీఘోరి, షేక్ జాబీర్, మీసాల శివనాగకృష్ణ, షేక్ షారు, షేక్ బాజీ, అద్దంకి ప్రసాద్, రాజులపాటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో కెమిస్ట్రీలో ఆర్టిఫిషయల్ ఇంటిలజెన్స్‌పై జాతీయ సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆ నెల 22, 23 తేదీల్లో 'రసాయనశాస్త్రంలో అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ పాత్ర, ప్రస్తుత ప్రగతి, రానున్న పరిస్థితులు' అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో సదస్సు పోస్టర్‌ను తూనికుంట్ల శ్రీనివాసు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ వినియోగం ఇటీవల విస్తృతమవుతుందన్నారు. ఆ క్రమంలో రసాయనశాస్త్రంలోనూ దాని వినియోగాన్ని ఇటీవలే ప్రారంభమైందన్నారు. మందుల తయారీకి సంబంధించి అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్‌ను వినియోగించటం ద్వారా మరింత మేలైన ఫలితాలను సాధించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఔషధ ఆవిష్కరణలో, వాటి పనితీరును అంచనా వేయటానికి విస్తృతమైన సమాచారాన్ని విశ్లేషించటానికి అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ చాలా ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా కొత్త అణువులు, వ్యాధి లక్షణాల తదితర అంశాలపై ఔషధాలను తయారు చేయటానికి, నూతన పరిశోధనలకు అర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ అండగా ఉండనునందన్నారు. దీనిపై చర్చించేందుకు దేశ వ్యాపితంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి విద్యావేత్తలు హజరుకానున్నట్లు పేర్కొన్నారు.22వ తేదీన జరిగే ప్రారంభ సభకు ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఆచార్య కే రామమోహనరావు ముఖ్యఅతిథిగా హజరవుతారన్నారు. 23వ తేదీన జరిగే ముగింపు సభకు కృష్ణా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు ముఖ్యఅతిథిగా హజరవుతారని వివరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశబూల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్టినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి : ఆచార్య సూర్యచంద్రరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులు గ్రంథాలయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకున్నప్పుడే మంచి విజ్ఞానవంతులవుతారని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య డి సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవం ఆ కళాశాల గ్రంథాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన ఆచార్య సూర్యచంద్రరావు మాట్లాడుతూ గ్రంథాలయాల విజ్ఞాన బండగారాలన్నారు. ఆ గ్రంథాలయాలు జా'నాన్ని, విజ్ఞానాన్నిఅందించే అద్భుత సాధానాలన్నారు. ఆ సాధానాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ ఉన్నతిని సాకారం చేసుకోవాలన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ వంటివి విద్యార్థులు ఆచరిస్తే అనుకున్నలక్ష్యాలను సాధిస్తారని వివరించారు. కేబీఎన్ కళాశాల 58 సంవత్సరాలుగా అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకొని అనేక మంది గొప్ప మహనీయులుగా ఎదిగారన్నారు. అటువంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలకు నగర వ్యాపితంగా పాఠశాలలు, కళాశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరుకావటం ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాలలోని గ్రంథాలయం సుమారు 90 వేల పుస్తకాలతో విద్యార్థుల వికాసానికి అండగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, గ్రంథాలయ విభాగాధిపతి శ్రీనివాసురాజు, అసిస్టెంట్ లైబ్రరియన్లు నాగలక్ష్మి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడాలి : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు.బాబు శ్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని గుణ్ణలపల్లి ప్రాంతంలో ఇంటింటా తిరుగుతూ బాండ్లను అంద జేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పార్టీల అధినేతల ఉమ్మడి మేనిఫెస్టో లోని అంశాలను సామాన్య ప్రజలకు వివరించి ప్రతి కుటుంబం కు వచ్చే మొత్తమును తెలియజేశారుఈ కార్యక్రమంలో కమ్మగంటి వెంకటేశ్వరరావు, తమ్మ భీమయ్య,బొడ్డు అభిలాష్, కిట్టయ్య,వుమ్మిటి లంబోదరరావు తదితరులు పాల్గొన్నారు